క్లుప్తంగా

ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

సూర్యాపేటటౌన్: జిల్లాలో జవహర్ నవోదయ 6వ తరగతి ప్రవేశ పరీక్ష శనివారం ప్రశాంతంగా జరిగింది. జిల్లాలో మొత్తం 8 సెంటర్లలో పరీక్ష నిర్వహించారు. ఉదయం 11.30గంటల నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు పరీక్ష జరిగింది. జిల్లాలో మొత్తం 1564 మంది విద్యార్థులకు 1186 మంది పరీక్షకు హాజరయ్యారు. జిల్లా విద్యాశాఖ అధికారి కె.అశోక్ పలు సెంటర్లను తనిఖీ చేశారు. పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు చెప్పారు.

తుంగతుర్తి : ఆరవ తరగతి ప్రవేశం కోసం మండల కేంద్రంలో జరిగిన నవోదయ ప్రవేశ పరీక్ష శనివారం ప్రశాంతంగా ముగిసింది. స్థానిక జెడ్పీ బాలుర పాఠశాలలోని పరీక్ష కేంద్రానికి 208 మంది విద్యార్థులకు 172 మంది పరీక్షకు హాజరైనట్లు ఎంఈఓ లింగయ్య తెలిపారు.

22న సెలవు ప్రకటించాలి

అర్వపల్లి : అయోధ్యలో సోమవారం బాలరాముడి విగ్రహప్రతిష్ఠ సందర్భంగా దేశంలోని వివిధ రాష్ట్రాలు సెలవు దినంగా ప్రకటించినందున తెలంగాణలో కూడా సెలవు ప్రకటించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రతిష్ఠ సందర్భంగా పల్లె పల్లెన పండుగ వాతావరణంలో ఉత్సవం నిర్వహిస్తున్నందున 22న సెలవు ప్రకటించాలని కోరారు.

ఒలింపియాడ్ పరీక్షకు ఎంపిక

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని అనాజీపురం ఆదర్శ పాఠశాల విద్యార్థులు పి.జ్యోతిక, హనుమంతు, శశ్వంత్‌లు శ్రీనివాస రామానుజన్ గణిత ఒలింపియాడ్ పరీక్ష లెవల్ 2కు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ప్రమీల తెలిపారు. శనివారం విద్యార్థులను అభినందించారు.

విలన్లకు మార్క్స్, లెనిన్ పేర్లు పెట్టడం తగదు



మాట్లాడుతున్న పోలెబోయిన కిరణ్‌కుమార్

దురాజ్‌పల్లి : గుంటూరు కారం సినిమాలో విలన్లకు మార్క్స్, లెనిన్ పేర్లు పెట్టి చెడుగా చూపించడాన్ని వ్యతిరేకిస్తున్నామని పీడీఎస్‌యూ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పోలెబోయిన కిరణ్ కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గుంటూరు కారం సినిమాలో అసభ్యకరంగా రాసిన పాటను సినిమా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింహాద్రి, మండాది శ్రీధర్, మురళి, శశి కుమార్, రహీం తదితరులు పాల్గొన్నారు.

ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్‌కు డాక్టరేట్ ప్రదానం



హైదరాబాద్‌లో డాక్టరేట్ అందుకుంటున్న తాడోజు వాణిశ్రీకాంత్‌రాజ్

నాగారం : మాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణిశ్రీకాంత్‌రాజ్‌కు యునైటెడ్ థియోలాజికల్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు శనివారం హైదరాబాద్‌లో డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా తాడోజు వాణిశ్రీకాంత్‌రాజ్ మాట్లాడారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో అనేక ప్రజా సేవా కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆధార్య ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వాణిశ్రీకాంత్‌రాజ్‌కు సన్మానం

అర్వపల్లి : ఆరాధ్య ఫౌండేషన్ చేస్తున్న సేవలకు గాను ఫౌండేషన్ చైర్‌పర్సన్ వాణిశ్రీకాంత్‌రాజ్‌కు యునైటెడ్ థియోలాజికల్ రీసెర్చ్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేయడాన్ని పురస్కరించుకొని శనివారం ఆ ఫౌండేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో వాణిశ్రీకాంత్‌రాజ్‌ను సన్మానించారు. సన్మానించిన వారిలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ వెంకటేశ్వర్లుగౌడ్, యూత్ అధ్యక్షుడు కొమ్ము విజయ్‌కుమార్, రెంటాల కరుణకుమార్, గిరిబాబు, శిగ రవికుమార్, జి.నాగేంద్రచారి, తిరుమలేష్, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

జెడ్పీటీసీ వీరప్రసాద్‌యాదవ్ జన్మదిన వేడుకలు

అర్వపల్లి : జిల్లా పరిషత్ ఫైనాన్స్ కమిటీ సభ్యుడు, జాజిరెడ్డిగూడెం జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ జన్మదిన వేడుకలను శనివారం అర్వపల్లిలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అతడిని పార్టీ నాయకులు గజమాలతో సన్మానించారు. పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ విద్యాసాగర్, కనుకు శ్రీను, ఉపసర్పంచ్ పి.ప్రభాకర్, కదారి నరేష్, గోపాల్, యాగానందం, రవీందర్‌నాయక్, ఎల్లంరాజు, సందీప్, నరేష్, సాయి పాల్గొన్నారు.



వీరప్రసాద్‌ను సన్మానిస్తున్న నాయకులు

అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలి



పెన్‌పహాడ్ : మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ సురేష్



తిరుమలగిరి : మాట్లాడుతున్న ఎంపీపీ



అర్వపల్లిలో సమావేశంలో పాల్గొన్న అధికారులు

పెన్‌పహాడ్ : గ్రామాల అభివృద్ధి కోసం అధికారులు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని జెడ్పీ సీఈఓ సురేష్ కోరారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అన్ని శాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహేందర్‌రెడ్డి, ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఎంపీఓ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక మండల స్థాయి అధికారులకు శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, మండల ప్రత్యేక అధికారి మాధవరెడ్డి, తహసీల్దార్ రమణారెడ్డి, ఎంపీడీఓ ఉమేష్‌చారి, మండల పంచాయతీ అధికారి మారయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : 2024–25 ఆర్థిక సంవత్సరానికి గాను జాజిరెడ్డిగూడెం మండలంలో చేపట్టనున్న పనులపై శనివారం మండల పరిషత్ కార్యాలయంలో అభివృద్ధి ప్రణాళిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల పనులపై చర్చించారు. ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డీఆర్‌డీఓ కిరణ్‌కుమార్, మండల ప్రత్యేక అధికారి రామారావునాయక్, ఎంపీఓ సందీప్‌కుమార్, వివిధ శాఖల మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ప్రణాళికలే కీలకం

గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలే కీలకమని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ అన్నారు. కుంచమర్తి గ్రామంలో అభివృద్ధి ప్రణాళిక ఏర్పాటుకు శనివారం జీపీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. వచ్చే ఏడాదిలో గ్రామంలో చేపట్టనున్న పనులపై చర్చించారు. ఈ సభలో సర్పంచ్ ఉగ్గం ఉపేంద్రలింగరాజు, కార్యదర్శి నవీన్‌రెడ్డి, సీహెచ్‌ఓ ఎల్.చరణ్, ఉపసర్పంచ్ ఎస్‌కె. సయ్యద్, వివిధ శాఖల సిబ్బంది, వార్డుసభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కల్తీ మందు పిచికారీ.. ఎండిన వరిపొలం



వరి పొలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

సూర్యాపేట రూరల్ : కల్తీ కలుపు మందు పిచికారీ చేయడంతో 12ఎకరాల వరిపొలం ఎండిపోయిన సంఘటన సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని రాయినిగూడెంలో చోటు చేసుకుంది. బాధిత రైతు కొణతం కర్ణాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. రైతు కర్ణాకర్‌రెడ్డి తనకున్న 6ఎకరాల భూమితో పాటు ఇంకో 6ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని మొత్తం 12ఎకరాల్లో వరి సాగు చేశాడు. వరి పంట ఏపుగా రావడానికి హుజూర్‌నగర్ నుంచి కలుపు మందులు తీసుకువచ్చి 12ఎకరాల్లో పిచికారీ చేశాడు. కలుపు మందు పిచికారీ చేసిన నాటి నుంచి 8రోజులకు వరి పొలం మొత్తం ఎండిపోయింది. దీంతో సుమారు రూ. 8లక్షల వరకు నష్టం వాటిల్లిందని, తనకు ఎలాగైనా న్యాయం చేయాలని రైతు కర్ణాకర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై వ్యవసాయాధికారులను సంప్రదించాడు. దీంతో ఎండిపోయిన వరి పొలాన్ని శనివారం మండల వ్యవసాయ అధికారి జానిమియా సందర్శించి మాట్లాడారు. వరి పంట నష్టంపై రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట నాయకులు ఎడ్ల వీరమల్లు యాదవ్, ముత్యాల సైదులు, ముత్యాల పిచ్చయ్య, రైతులు తదితరులు ఉన్నారు.

సైన్స్‌ఫేర్‌కు విద్యార్థుల ఎంపిక

తిరుమలగిరి : రాష్ట్ర శాస్త్రీయ వైజ్ఞానిక ప్రదర్శన 2023–24 సంవత్సరానికి గాను జిల్లా స్థాయిలో నిర్వహించిన సైన్స్‌ఫేర్ (ఆన్‌లైన్)కు తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆవుల శ్రీనిధి, కొర్ర మహేశ్వరి ఎంపికైనట్లు హెచ్‌ఎం శ్రీనివాస్ తెలిపారు. రీసైకిల్ ఆఫ్ ఫ్లోరల్ వేస్ట్ ప్రాజెక్టు ప్రదర్శనకు వారిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం విద్యార్థులను అభినందించారు. ఈ నెల 24 నుంచి జరుగబోయే రాష్ట్ర స్థాయి సెమినార్‌లో విద్యార్థులు వారు చేసిన ప్రాజెక్టును ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు జిలుకర శ్రీనివాస్ పాల్గొన్నారు.

'దేశ ఐక్యతను దెబ్బతీస్తున్న మోదీ'



మాట్లాడుతున్న కొత్తపల్లి శివకుమార్

దురాజ్‌పల్లి : రాముడి పేరుతో రాజకీయం చేస్తూ దేశంలో ఐక్యతను, సమానత్వాన్ని ప్రధాని మోదీ దెబ్బతీస్తున్నారని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మోదీ ప్రధానమంత్రి అయ్యాక ఎన్నికలు వచ్చే ముందు ఏదో ఒక విధంగా మతం పేరుతో, దేశభక్తి పేరుతో ప్రజల్ని రెచ్చగొట్టి పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కారింగుల వెంకన్న, పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా రాంజీ, పార్టీ నాయకులు సయ్యద్, వీరబోయిన రమేష్, పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షుడు చంద్రకళ, ఉపాధ్యక్షురాలు రేణుక, చిత్తలూరి లింగయ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులకే ఇళ్లు కేటాయించాలని వినతి



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి : సూర్యాపేట జిల్లా కేంద్రంలో డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిజమైన లబ్ధిదారులకే కేటాయించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో ఏఓ సుదర్శన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో ఇళ్లను వార్డు కౌన్సిలర్లు చెప్పినవారికే ఇచ్చారని తెలిపారు. గతంలో చేపట్టిన ఇళ్ల కేటాయింపుపై అధికారులతో రీఎంక్వయిరీ చేయించాలని, అసలైన లబ్ధిదారులకే ఇళ్లు అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు బొమ్మగాని శ్రీనివాస్, మురగండ్ల లక్ష్మయ్య, నిమ్మల ప్రభాకర్, రేగటి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ



చివ్వెంల నుంచి అక్షింతలు తీసుకెళ్తున్న భక్తులు



అర్వపల్లిలో అక్షింతలు పంపిణీ చేస్తున్న స్థానికులు

చివ్వెంల : అయోధ్యలో ఈ నెల 22న రామమందిరం, శ్రీబాలరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన నేపథ్యంలో శనివారం చివ్వెంల మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలకు అయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కోఆర్డినేటర్ గుగులోతు జైల్ సింగ్, రాజుతండా సర్పంచ్ ధరావతు భద్రునాయక్, రమావత్ మంగ్తా నాయక్, ధరావతు శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లిలో ఇంటింటికీ అక్షింతల పంపిణీ..

అర్వపల్లి : అయోధ్యలో ఈ నెల 22న జరిగే రామమందిరం ప్రారంభోత్సవం, శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలను పురస్కరించుకొని అయోధ్య నుంచి వచ్చిన రాముడి అక్షింతలకు శనివారం అర్వపల్లిలో పూజలు జరిపి ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు. ప్రతిష్ఠ రోజున ప్రతి ఇంటి ముందు దీపాలు వెలిగించి ఇళ్లపై కాషాయం జెండా కట్టాలని కోరారు. అలాగే ఆలయాల్లో పూజలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిన్నె అశ్విన్‌ముదిరాజ్, లింగంపల్లి వేణు, మారపాక వినేష్, పార్థు, క్రాంతి, వంశి, లింగంపల్లి సాయి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన



నాగారంలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వాహకులు

నాగారం : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడియం రామచంద్రయ్య అన్నారు. శనివారం మండలంలోని నాగారం, నాగారంబంగ్లా గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఆయుష్మాన్ భారత్, ఉజ్వల్ యోజన, ముద్ర రుణాలు, బీమా తదితరల పథకాలపై వివరించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ పథకాలపై రూపిందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అలాగే నాగారం, నాగారం బంగ్లా గ్రామాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు టీబీ, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ మేనేజర్ అనంత్‌గుప్తా, డాక్టర్ శ్రావణ్‌కుమార్, బీజేపీ రాష్ట్ర నాయకుడు దండ శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు మొల్కపురి చిరంజీవి, మంగదుడ్ల రమేష్, మహేష్, కడియం శ్యాం, కడియం మధు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీలు, కెనరా బ్యాంక్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ల ఆవిష్కరణ



పెన్‌పహాడ్ : క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జెడ్పీ సీఈఓ సురేష్, అధికారులు



పెన్‌పహాడ్ : టీఆర్‌టీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ నాయకులు

పెన్‌పహాడ్ : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో టీబీఈఎస్ఎస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను జెడ్పీ సీఈఓ సురేష్ శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఎంపీఓ నరేష్, ఏఓ కృష్ణసందీప్, ఎంఈఓ నకిరేకంటి రవి, పీఆర్ఏఈ గోపి, ఏపీఓ రవి, ఏఈఓ మనోజ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

టీఆర్‌టీఎఫ్ క్యాలెండర్..

నాగులపాటి అన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీఆర్‌టీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గులాం జహంగీర్ శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దశరథరామారావు, అనిత, సత్యనారాయణ, రజియాసుల్తాన, కవిత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలో యాదవ రాజ్యాధికార సాధన సమితి 2024 సంవత్సర క్యాలెండర్లను శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బడుగుల నాగార్జునయాదవ్, సంఘం జిల్లా అధ్యక్షుడు ఉప్పుల నాగమల్లు యాదవ్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

చివ్వెంల : వట్టిఖమ్మంపహాడ్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రౌతు రాఘవరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో మృతుడి కుటుంబాన్ని శనివారం పలువురు నాయకులు పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ దస్తగిరి, మాజీ ఎంపీటీసీ పబ్బు సైదులు, మాజీ సర్పంచ్ జటంగి వెంకటేశ్వర్లు యాదవ్, రావిచెట్టు సత్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాల పరిశీలన



తిరుమలగిరిలో ఓటు నమోదు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ రమణారెడ్డి



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో దరఖాస్తులు పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీనివాసులు



నూతనకల్ : పెద నెమిలలో ఓటరు నమోదును పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్‌రావు

తిరుమలగిరి : పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తిరుమలగిరి తహసీల్దార్ రమణారెడ్డి కోరారు. శనివారం మండలంలో జరుగుతున్న ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆదివారం కూడా అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, శోభ, శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్లు ఫహీదా, అండాలు, కవిత పాల్గొన్నారు.

అర్వపల్లి : 18 ఏళ్లు నిండిన వారు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు కోరారు. శనివారం జాజిరెడ్డిగూడెం, సీతారాంపురం గ్రామాల్లో ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ కంఠమయ్య, గిర్దావర్‌లు కరుణాకర్, నవీన్, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

నూతనకల్ : అర్హత కలిగిన యువతి, యువకులు ఓటరుగా నమోదు కావాలని తహసీల్దార్ ఎం. శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండల పరిధిలోని గ్రామాల్లో నిర్వహించిన ప్రత్యేక ఓటరు నమోదును పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, బీఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

చివ్వెంల : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ రంగారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2020 నవంబర్ 1వ తేదీ నాటికి డిగ్రీ పూర్తి చేసినవారు ఓటు నమోదు చేసుకోవాలన్నారు. గతంలో దరఖాస్తు చేసుకున్న వారు కూడా మళ్లీ చేసుకోవాలని సూచించారు. పట్టభద్రులు వారి ఓటర్ కార్డు, ఆధార్ కార్డు, గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్లను గెజిటెడ్ ధ్రువీకరణ చేయించి తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించాలని కోరారు. ఫిబ్రవరి 6వ తేదీలోగా నమోదు చేసుకోవాలని సూచించారు.

ఎస్‌ఎంసీ ఎన్నికల నోటిఫికేషన్ ప్రదర్శన



తిరుమలగిరి : అనంతారం మోడల్ స్కూల్‌లో ఓటరు జాబితాను ప్రదర్శిస్తున్న ఉపాధ్యాయులు

తిరుమలగిరి : రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల యాజమాన్య కమిటీ ఎన్నికలకు నోటిఫికేషన్‌ను విడుదల చేయడంతో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు నోటిఫికేషన్‌ను, పాఠశాల ఎన్నికల ఓటర్ల జాబితాను నోటీస్ బోర్డులపై అంటించారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బాలరాజు, అశోక్‌రెడ్డి, సోమయ్య, శ్రవణ్‌కుమార్, మల్లయ్య, దస్తగిరి, రామాంజనేయులు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఎంసీ ఎన్నికలకు ఏర్పాట్లు చేయాలి

నూతనకల్ : ఈ నెల 29న జరగనున్న పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలకు సంబంధించి ఓటరు జాబితాను సిద్ధం చేయాలని మండల విద్యాధికారి రాములు నాయక్ అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు సంబంధించి శనివారం మండల రీసోర్స్ భవనంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఓటరు జాబితాలో ఎలాంటి తప్పిదాలు దొర్లకుండా సరిచూడాలని కోరారు.

నాగారం : మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికకు శనివారం ఎన్నికల షెడ్యూల్ విడుదలైనట్లు మండల విద్యాధికారి బి.బాలునాయక్ తెలిపారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 20న ఎస్‌ఎంసీ సభ్యులు, ఎస్‌ఎంసీ చైర్మన్, వైస్‌చైర్మన్‌ల ఎన్నిక కోసం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నోటీసులు అంటించడం, తల్లిదండ్రుల జాబితాను ప్రదర్శించినట్లు తెలిపారు. 22న తల్లిదండ్రుల జాబితాపై అభ్యంతరాల స్వీకరణ, సమస్యల పరిష్కారం, 24న ఎస్‌ఎంసీ సభ్యుల ఎన్నిక కోసం తుది జాబితా విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. 29న ఎస్‌ఎంసీ సభ్యుల, ఎస్‌ఎంసీ చైర్మన్, వైస్‌చైర్మన్‌ల ఎన్నిక ఉంటుందన్నారు.

ఆర్థికసాయం అందజేత

మద్దిరాల : మండల పరిధిలోని రెడ్డిగూడెం గ్రామానికి చెందిన నాగెల్లి ఉపేందర్ భార్య శృతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో ఉపేందర్ చిన్ననాటి మిత్రులు శనివారం మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులకు రూ.15వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మృతురాలి చిన్ననాటి స్నేహితులు బెడద రవి, బర్పటి రవీందర్, వెలుగు సైదులు, కొమ్ము మల్లయ్య, బూర్గుల హరికృష్ణ, బ్రహ్మదేవర కవిత, వెలుగు రమేష్, అర్తి సుధాకర్, అంకటి శ్రీను పాల్గొన్నారు.

దేవాలయాల శుద్ధీకరణ



మిర్యాలలో దేవాలయాన్ని శుద్ధి చేస్తున్న భక్తులు

నూతనకల్ : అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠను పురస్కరించుకొని మండల పరిధిలోని గ్రామాల్లో బీజేపీ ఆధ్వర్యంలో శనివారం దేవాలయాలను శుద్ధిపర్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మద్ది సంజీవరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ మాతంగి వెంకన్న, ముత్యం మధు, కప్పల సత్యం, దశరథ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ నిర్మాణానికి విరాళం

నాగారం : నాగారం మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో ప్రతిభ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న అంబేద్కర్, పూలే అధ్యాయన వేదిక (గ్రంథాలయం) నిర్మాణానికి గ్రామానికి చెందిన మహంకాళి సోమన్న శనివారం తన వంతుగా రూ.7వేల విరాళం అందజేశారు. అనంతరం సోమన్నను యూత్ సభ్యులు అభినందించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ యూత్ అధ్యక్షుడు బోడ పరశురాములు, సభ్యులు వంగూరి సుధాకర్, వంగూరి ఉపేందర్, యల రవి, వంగూరి ఎల్లేష్, గట్టగాళ్ల శ్రీను, గుడిపాటి పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

జైశ్రీరామ్ ఆకారంలో విద్యార్థుల ప్రదర్శన



సూర్యాపేట టౌన్ : జై శ్రీరామ్ ఆకారంలో కూర్చున్న ఎస్‌ఎల్‌ఎస్ విద్యార్థులు



బేబీమూన్ స్కూల్‌లో..

సూర్యాపేటటౌన్ : అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠాపనను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఎస్‌ఎల్‌ఎస్ స్కాలర్స్ పాఠశాలలో విద్యార్థులు శనివారం జై రామ్ ఆకారంలో కూర్చొని శ్రీరాముడిపై భక్తిని చాటారు. విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకుంది.

సూర్యాపేట : అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపన సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని బేబీమూన్ స్కూల్ ఆవరణలో విద్యార్థులు శనివారం ప్రత్యేక ప్రదర్శన కనబర్చారు. జైశ్రీరామ్ ఆకారంలో విద్యార్థులు ప్రదర్శన ఇచ్చి ఆకట్టుకున్నారు.

సీఎస్‌ఐ చర్చి వార్షికోత్సవం

నాగారం : మండల కేంద్రంలో సీఎస్‌ఐ చర్చి (పరిశుద్ధ లూకా దేవాలయం) 8వ వార్షికోత్సవాలను క్రైస్తవులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు డాక్టర్ ప్రిస్కిల్లా పరిమళరూబేస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ జి.రత్నాకర్, గ్రూప్ సెక్రటరీ కదారి సోమయ్య, రాజు, వినీల్ జాయ్, జక్కుల రాజు, ముదిగొండ లాజర్, ఎల్క శ్రీను, కర్ణాకర్, జాజుల మనీ, విజయ్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో పేరెంట్స్, టీచర్ల సమావేశాలు

నాగారం : మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాల్లో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల (పీటీఎం) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రగతి, పఠన సామర్థ్యాలు, పాఠశాలల్లో మౌలిక వసతులపై చర్చించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడారు. తల్లిదండ్రులు విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పల్స వెంకన్న, నారాయణ, వాసం ప్రభాకర్, వి.మల్లయ్య, బిందులత, మక్సూద్, ప్రిన్సిపల్ కుంట రమేష్, ఉపాధ్యాయులు, ఎస్‌ఎంసీ చైర్మన్లు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులు అవలంబించాలి



రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

నూతనకల్ : రైతులు మామిడి తోటల్లో యాజమాన్య పద్ధతులను అవలంబించి అధిక దిగుబడులు పొందాలని కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త సీహెచ్ నరేష్ అన్నారు. శనివారం నూతనకల్ మండల పరిధిలోని వెంకెపల్లిలో మామిడి రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి బి. శ్రవంతి, సస్య రక్షణ విభాగం శాస్త్రవేత్త ఆదర్శ్, రైతులు సైరెడ్డి సుధీర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, పాల్వాయి వెంకటమల్లు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ కమిటీ ఏర్పాటు హర్షణీయం

తుంగతుర్తి : గత అసెంబ్లీ ఎన్నికల ముందు మాదిగలకు ప్రధాని నరేంద్రమోదీ ఇచ్చిన హామీ మేరకు కేంద్ర కేబినెట్ కార్యదర్శి రాజీవ్‌గౌబా ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేయడం హర్షణీయమని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు అన్నారు. శనివారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీతోనే మాదిగలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఆయనతోపాటు బీజేపీ నాయకులు తదితరులు ఉన్నారు.